# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





2 రైతుల పాలిట శాపంగా చంద్రబాబు పాలన


కడప | సంపుటి:01 | సంచిక:88 | ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana






సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం..

# గిరిజన చట్టాలను కాపాడతాం

**-రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే**

**-సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం**

**-సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి**

**-సీఎం చంద్రబాబు నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి,ఉండవల్లి:

సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాంనేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్.

మిగతా 2లో



## ఎవరైనా సిఫార్సు చేశారా?

2

**-రుషికొండ బిల్లుల చెల్లింపుపై మంత్రి పయ్యావుల ఆగ్రహం**

**-బిల్లులు ఎందుకు చెల్లించారంటూ అధికారులను నిలదీసిన మంత్రి పయ్యావుల**

**-మీ సొంత నిర్ణయమా లేక ఎవరైనా సిఫార్సు చేశారా అంటూ ఆరా**

**-ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించిన బిల్లులు కాదని అధికారుల వివరణ**

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే



**-నెల్లూరు జిల్లా కందుకూరులో సీఎం చంద్రబాబు పర్యటన**

**- కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని ముఖ్యమంత్రి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

మిగతా 2లో



## ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

-మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య

2

-రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారు

-మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్



## దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీ అరెస్ట్

వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. దళితుడిని కిడ్నాప్ చేసినందుకు వల్లభనేని వంశీ జైలుకెళ్లారని స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని,

మిగతా 2లో



## పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించవచ్చు

-విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

- సదస్సులో పాల్గొని కీలకమైన అంశాల గురించి మాట్లాడిన మంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి న్యాయవిచారణలో కీలకమైన సాంకేతిక ఆధారాల పాత్రపై మాట్లాడారు. న్యాయవాదులందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థల్లో మహిళలు ఎక్కువ ఉండడం శుభపరిణామమని వివరించారు.పోలీస్, లాయర్ వృత్తిలోకి రావడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. ఎక్కడబడితే అక్కడ సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారని అన్నారు.

నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్‌గ్రేడ్ అవ్వాలని మంత్రి సూచించారు. సాంకేతికతని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని అన్నారు. పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చని మంత్రి తెలిపారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయవాదులని మంత్రి కొనియాడారు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం న్యాయ వ్యవస్థకు ఉందని తెలిపారు.

మిగతా 2లో

## షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్

**-దక్షిణ భారతదేశంలో పవన్ కల్యాణ్ ఆధ్యాత్మిక పర్యటన**

**-6 సుప్రసిద్ధ ఆలయాల సందర్శన**

**-తిరుత్తణి ఆలయ సందర్శనతో పూర్తయిన పవన్ యాత్ర**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కల్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు పవన్ ను పూలమాలలు, శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్ కు పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## 2019లో వైసీపీకి పాట పాడి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నా: సింగర్ మంగ్లీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

2019 ఎన్నికలకు ముందు వైసీపీకి పాట పాడినందుకు తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని ప్రముఖ గాయని మంగ్లీ అన్నారు. నా పాట ప్రతి ఇంట్లో పండుగ పాట కావాలని, కానీ పార్టీల పాట కాకూడదన్నది తన అభిప్రాయమని అన్నారు. 2024లో ఎన్నికల్లో తాను ఏ పార్టీకి పాటలు పాడలేదని తెలిపారు. తనకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు. దేవుడి కార్యక్రమానికి వెళితే తనపై రాజకీయ పార్టీ ముద్ర వేసి ఆరోపణలు చేయడం సరికాదని ఆమె అన్నారు.ఆమె ఇటీవల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి అరసవల్లి దేవాలయానికి వెళ్లారు. దీంతో టీడీపీ క్యాడర్‌తో పాటు సామాజిక మాధ్యమంలో అసంతృప్తులు వెల్లువెత్తాయి. దీంతో మంగ్లీ బహిరంగ లేఖ రాశారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు తనను సంప్రదిస్తే పాట పాడానని అన్నారు. పాటలు పాడానే తప్ప ఇతర పార్టీలకు సంబంధించిన ఎవరినీ ఒక్కమాట అనలేదని ఆమె అన్నారు.

## దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించవచ్చు

మొదటిపేజీ తరువాయి

న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి స్వయంగా తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. దొంగతనాలు, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్‌లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం సులభమని తెలిపారు. ఫాస్ట్‌ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోస్కో కోర్టులు ఎన్నో ఉన్నాయని తెలిపారు.

## చెరువులో బోల్తా పడిన స్కూల్ పిల్లల బస్సు

ప్రజాభూమి పలాస:



శ్రీకాకుళం జిల్లా మందస మండలం ఉమ గిరి సమీపంలో ఉన్న చెరువులో అదుపుతప్పి ఓ ప్రైవేట్ బస్సు బోల్తా పడింది శనివారం సాయంత్రం స్కూలు పిల్లలతో వెళ్తున్న బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి చెరువులకు దూసుకెళ్లింది ఈ ప్రమాదంలో ఐదుగురు చిన్నారులకు గాయాలయ్యాయి గమనించిన స్థానికులు హటావోటెన ఘటన స్థలానికి చేరుకొని చెన్నారులను చికిత్స నిమిత్తం మానస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రైతుల పాలిట శాపంగా చంద్రబాబు పాలన

ప్రజాభూమి నెల్లూరు:

ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి రైతువ్యతిరేకి అని వైయస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాడు వ్యవసాయం దండుగ అన్నాడు, నేడు ఏకంగా సాగునీటి కాలువలనే ప్రైవేటు పరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ హయాంలో విత్తు నుంచి విక్రయం వరకు రైతుకు అండగా నిలిచిన ఆర్బీకేలను చంద్రబాబు కక్షసాధింపులో భాగంగా పూర్తిగా నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మిర్చి రైతులు రేటు లేక కన్నీరు పెడుతుంటే చంద్రబాబు దళారీలకు కొమ్ముకాస్తున్నడని ఆక్షేపించారు. కూటమి సర్కార్ అసమర్థత, నిర్లక్ష్యం, రైతు వ్యతిరేక విధానాలు రైతుల పాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఆర్బీకే వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసింది. గత వైయస్సార్సీపీ పాలనలో రైతుల కోసం మొత్తం 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఆక్వాఫీడ్, సీడ్, సంపూర్ణ దాణా వంటి సాగు ఉత్పాదకాలన్నీ ఆర్బీకేల ద్వారా నిర్వహించారు. గిట్టుబాటు ధర కల్పించడం, నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లించడంలో ఆర్బీకేలు రోల్ మోడల్‌గా పనిచేశాయి. ఆర్బీకే సేవలను దేశంలో ఉన్న వివిధ రాష్ట్ర బృందాలు పరిశీలించడంతోపాటు ఇథియోపియో, వియత్నం వంటి దేశాల నుంచి బృందాలు వచ్చి పరిశీలించాయి. వారి దేశాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాయి. ఐక్యరాజ్యసమితి అనుబం ధ సంస్థగా ఉన్న ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, నీతి అయోగ్, ఆర్బీఐ, ఐసీఐఆర్ వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేలను ప్రశంసించాయి. కూటమి ప్రభుత్వం వచ్చా క రైతులను ఎలా దోచుకోవాలనే ఆలోచన తప్ప, వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలన్న చిత్తశుద్ధి కనిపించడం లేదు. రైతు ఏవిధంగా నష్టపోతున్నాడనే విషయంపై ముఖ్యమంత్రి కానీ, వ్యవసాయ శాఖ మంత్రికి కానీ అస్సలు పట్టడం లేదు. సమీక్షలు నిర్వహించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదు. వైయస్ జగన్ తీసుకొచ్చిన ఆర్బీకే విధానం ఉండకూడదు, ఆయన పేరు వినిపించకూడదన్న కుట్రతో రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్చేసి వదిలేశారు. గతంలో సీఎం యాప్ ద్వారా పలానా గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది అనే వివరాలతో పాటు ఏరోజు ధరలు ఆరోజు చూసుకునే వెసులుబాటు ఉండేది. రైతుల కష్టనష్టాలపై గ్రామ స్థాయి అధికారే నేరుగా ముఖ్యమంత్రికి రిపోర్టు ఇచ్చే వ్యవస్థ ఉండేది. ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన కారణంగా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు వచ్చాయి. రైతులకు ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గిపోయింది. మద్దతు ధర లభించడం లేదని అన్నారు.

## గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం... గిరిజన చట్టాలను కాపాడతాం

మొదటిపేజీ తరువాయి

300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు.

పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు. గిరిజన చట్టాలను కాపాడతాంసేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మా నినాదం.

ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

మొదటిపేజీ తరువాయి

పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్: ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు.

ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా: ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు.

పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నాం: గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులకు రూ.1600 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు.

సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకుముందు కందుకూరు చేరుకున్న సీఎంకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

## షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్



మొదటిపేజీ తరువాయి

ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆయన తనయుడు అకీరా నందన్, మిత్రుడు టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు. అరుల్మిగు సోలైమలై ఆలయ సందర్శన అనంతరం పవన్ కల్యాణ్ తిరుత్తణి ఆలయానికి తరలి వెళ్లారు. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పర్యటనలో పవన్ వెంట తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసలు కూడా ఉన్నారు. షష్ట షణ్ముఖ యాత్రలో పవన్ కల్యాణ్ మొత్తం 6 సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

## ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు.మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు.బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## బ్రహ్మాండ వాసు దేవుని బ్రహ్మోత్సవం

**-మందుసాలో వాసుదేవుని 16వ బ్రహ్మోత్సవాలు**
**-17 నుండి 23 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహణ**
**-ముస్తాబవుతున్న మందస**

ప్రజాభూమి పలాస:

మందసలో శ్రీనివాస దేవ పెరమాల్ బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరపడానికి నిర్వాహకులు సలహాలు చేస్తున్నారు వాసు దేవుని 16వ బ్రహ్మోత్సవాలను ఆలయ అభివృద్ధి కమిటీ విజయవంతం చేయడానికి శ్రమిస్తుంది బ్రహ్మోత్సవాలకు మందస ముస్తాబవుతుంది శ్రీ వాసుదేవ పెరుమాళ్ ఎంతో దారాత్మక ఆలయం 14వ శతాబ్దానికి చెందినది ఒడిశా శిల్పాలు ఆలయాన్ని నిర్మించడంతో ఒడిశాలోని ఎంతో ప్రసిద్ధి చెందిన లింగరాజాలయాన్ని వాసుదేవ ఆలయం హోలీ ఉంటుంది ఒక్క అంట సంస్కృతి ఆలయంలో కనిపిస్తుంది కాంచీపురంలోని శ్రీ వరదరాజ స్వామి ఆలయం ప్రాంతంలో స్వామివారి విగ్రహాన్ని శిల్పులు తయారు చేశారు కష్టశిలతో శ్రీ వాసుదేవుని నిజస్వరూపాన్ని చెక్కారు మందస సంస్థానాన్ని రాజులు పరిపాలించే కాలంలో ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది వారి హయాంలో స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేవి రాచరిక పాలనలో 9 రాజుల పాటు వాసుదేవుని బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారు రాజరిక పాలన అంతరించడంతో కాలక్రమేనా బ్రహ్మోత్సవాలు నిలిచిపోయాయి శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో 2010 వా సంవత్సరం ఫిబ్రవరి 5న తేదీన బ్రహ్మోత్సవాలు పున ప్రారంభించారు ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మందస శ్రీ వాసుదేవ స్వామి 16వ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి ప్రత్యేకంగా శ్రీ త్రితండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జి ఆర్ స్వామి శ్రీ కెతండి అహోబిల రామానుజ జి ఆర్ స్వామి శ్రీ గీతాన్ని దేవరాజ రామానుజ జి ఆర్ స్వామి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు కూర్మాచార్యులు వాసుదేవా సేవా సమితి ప్రతినిధులు తెలిపారు

1744వ సంవత్సరంలో వాసుదేవ ఆలయాన్ని మందస సంస్థానానికి విధ్వంసులుగా నరసాపురానికి చెందిన తెలికిచెర్ల కందాడ రామానుజన్ స్వామి విధ్వంసులుగా ఉంటూ ఆలయానికి స్థానధార్యులుగా ఉండేవారు ఇతని వద్ద శ్రీ దండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి గోపాలచార్య స్వామి శిష్యులుగా ఉండేవారు వాసుదేవుని ఆలయ ప్రాంగణంలో ఉన్న వేద పాఠశాలలో వీరు ఇరువురు చేరి వేద పండిత విద్యను అభ్యసించారు ఈ వేద పాఠశాలలో ఎంతో మంది ప్రముఖులు వేదాంత విద్యను అభ్యసించి వాసుదేవ ఆలయంలో నిత్య పూజలు జరిపేవారు ప్రతి ఆట అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అప్పటి రాజురిక పాలనలో ఉన్న ఇరుగుపొరుగు రాజ్యాల నుండి ఆశ భక్తి జనం వచ్చేవారని ప్రతీది రాజరిక పాలన అంతరించిన తర్వాత కొన్ని దశాబ్దాల పాటు ఆలయం మూతబడి శిథిలావస్థకు చేరుకుంది శ్రీ త్రితండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి గోపాలచారి స్వాములు వద్ద త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జి ఆర్ స్వామి శిష్యరికం చేశారు ఆయన వాసుదేవుని ఆలయాన్ని చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి గురువులు స్మారకార్థం చేసేందుకు సంకల్పించారు ఈ ఆలయాన్ని పునప్రతిష్ఠించేందుకు పూనుకున్నారు 2000 జూలై 7వ తేదీన చిన్న జీయర్ స్వామి సారథ్యంలోని మధుబయ్య వేదాంత ఆచార్య పీఠం దేవాదాయ శాఖ నుంచి వాసుదేవుని ఆలయం పై సర్వహక్కులు తీసుకుంది శిథిలావస్థకు చేరిన ఆలయం 2001 నుంచి ఆలయం పునర్నిర్మాణ పనులు చేపట్టారు నిర్మాణానికి సుమారు రెండు కోట్లు ఇచ్చినారు ఒడిశాకు చెందిన శిల్పకళాకారులను తెప్పించి పూర్వకళాకృతిలో నిర్మాణం జరిపారు 2009 ఫిబ్రవరి 19వ తేదీన సాంప్రదాయ బద్ధంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా కులప్రతిష్టించారు రాజరిక పాలన ఉన్న విగ్రహాన్ని యధావిదంగా ఉన్న ప్రతిష్టించారు వాసుదేవుని తిరుపతి కొండపై ఉన్న వెంకటేశ్వర స్వామి విగ్రహం మాదిరిగానే నల్ల రాతితో వాసుదేవుడు నిజస్వరూపం ఉండటం విశేషం గత 15 ఏళ్లుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఈ ప్రాంతీయులే కాకుండా ఇతర జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు.

## 'ఎవరైనా సిఫార్సు చేశారా?'

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టరుకు బిల్లుల చెల్లింపుల వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టరుకు ఎందుకు బిల్లులు చెల్లింపులు చేశారంటూ? ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై ఆయన మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టరుకు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు వెల్లడించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లుల చెల్లింపు జరిగినట్టు అధికారులు వివరించారు. వేరే బిల్లులైనా సరే ఆ కాంట్రాక్టరుకు ఎందుకు చెల్లింపులు జరపాల్సి వచ్చిందని మంత్రి పయ్యావుల అసంతృప్తి వ్యక్తం చేశారు.

చెల్లింపులు జరిపితే పరిణామాలు : గతంలో ఓసారి చెప్పినా వినకుంటే ఎలా అంటూ మండిపడ్డారు. అసలు ఆ కాంట్రాక్టరుకు జరిపిన చెల్లింపుల వివరాలు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? లేక సొంత నిర్ణయమా? అంటూ అధికారులను మంత్రి ప్రశ్నించారు.

ఇకపై ఆ కాంట్రాక్టరు చేపట్టిన ఎలాంటి పనులకైనా సరే బిల్లుల చెల్లింపులు చేపట్టవద్దని స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురాకుండా బిల్లుల చెల్లింపులు జరిపితే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందంటూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్టోబర్,


3 ఆదివారం , ఫిబ్రవరి 16, 2025
Sunday, February 16, 2025

ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా/అనంతపురం


# లక్ష్యాల సాధనలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

## ప్రజా ప్రతినిధుల సమస్యల పరిష్కార వేదిక కు పది అర్జీలు.

ప్రజాభూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి లోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రజాప్రతినిధుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం టిడిపి కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి రెడ్డి, ఆర్ఐ ప్రమీలమ్మ, వన్నూరప్పలతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, ప్రజలు ,రైతులు తమ సమస్యలను అర్జీలరూపంగా సమర్పిస్తే అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే ప్రజా ప్రతినిధుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి నాయకుడు చంద్రశేఖర్ గౌడ్, బయన్నపల్లి రవి, హరి లతోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సమస్యల వేదికకు ప్రజల నుండి పది అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఏడు, కొలతల కోసం ఒకటి, మరో రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాభూమి, రాప్తాడు :



పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డి ఎల్ డి ఓ లలితబయి ,ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు . శనివారం మండల పరిధిలోని ప్రసన్న పల్లి పంచాయతీలోని చిన్మయ నగర్ లో సర్పంచ్ శశికళ పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమం కి ఎంపీడీవో విజయలక్ష్మి డిఎల్పిఓ లలితా బాయి తెదేపా నాయకులు ఉప్పర శ్రీనివాసులు అధ్యక్షత వహించి ఈ సందర్భంగా ముందుగా పారిశుద్ధ కార్మికులు , ప్రజలచే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు భాగస్వాములై స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు గ్రామపంచాయతీలో సమస్యలను ప్రజలు అధికారులు ప్రజా ప్రజల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ ,పంచాయతీ సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## లేపాక్షి ఉత్సవాలకు అన్నదాన కమిటీ లక్ష రూపాయలు అందజేత.

ప్రజా భూమి ,లేపాక్షి:



లేపాక్షి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు అన్నదాన కమిటీ ట్రస్ట్ సభ్యులు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ కు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూల పల్లకి, కీలు గుర్రాల కోసం లక్ష రూపాయలు వెచ్చించాలని చైర్మన్ రమానందన్ కు సూచించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాలను ఎమ్మెల్యే బాలకృష్ణ సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దల సలహాలను తప్పక పాటిస్తామని తెలిపారు. ఈనెల 25 నుండి మార్చి 1వ తేదీ వరకు జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని చైర్మన్ కోరారు.

## రాష్ట్ర స్థాయిలో ఎల్.ఆర్.జి విద్యార్థినీల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




అనంతపురం ఆర్డీటీ క్రీడా గ్రామంలో ఖేలో ఇండియా అస్మిత అండర్–13 బాలికల ఫుట్ బాల్ పోటీలలో హిందూపురం రూరల్ మండలం కిరికెర ఎల్.ఆర్.జి విద్యార్థినీలు పాల్గొని విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యా సంస్థల కార్యదర్శి బాల సుందరం హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలను శనివారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా బాలసుందరం, ఏఓ సంజీవ రెడ్డి, హెచ్ఎం ప్రసాద్ లు మాట్లాడుతూ, ఈ పోటీలను ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుండి ఎంపిక చేసిన ఆరు జట్ల నడుమ రెండు వారాల పాటు రౌండ్ రాబిన్ పద్ధతిలో మొత్తం 30 మ్యాచ్ లు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో ఒక్క ఎల్ ఆర్ జి పాఠశాల నుండి 7 మంది విద్యార్థులు పాల్గొని మ్యాచ్ లో మంచి ప్రతిభ కనబర్చి, జట్టు విజయానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. విజయం సాధించిన క్రీడ కారులను ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జే. వి. అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి సలీం అభినందిం చారన్నారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోనే పాఠశాల విద్యార్థులు క్రీడల్లో బాగా రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, హరీష్, హరీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్వీఐటీ కళాశాలలో ఘనంగా పోస్టర్ ప్రజెంటేషన్

### -ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి
### -కళాశాల యాజమాన్యం

ప్రజాభూమి, రాప్తాడు :

ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ వి ఐ టి కళాశాల చైర్మన్ విఆర్ శర్మ, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు . శనివారం ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థుల రూపొందించిన వివిధ రకాల పోస్టర్లను ,ఆవిష్కరణలను ప్రదర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని అద్భుతంగా ప్రదర్శించారని ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలోని నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు దోహదపడతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి ,ఏవో ఏ వెంకటకృష్ణారెడ్డి కళాశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .





### -పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత
### -మున్సిపల్ చైర్మెన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్వచ్ ఆంధ్ర లక్ష్యాల సాధనలో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని, పర్యావరణాన్ని కాపాడమే లక్ష్యంగా పని చేయాలని మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పర్యావరణ రక్షణ వంటి అంశాలలో ప్రజలందరూ బాధ్యతగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 3, 4, 5, 6, 7, 29 వార్డుల పరధిలో ఉన్న శాంతి నగర్, త్యాగరాజ్ నగర్, ఆర్టీసి కాలనీ, ఆబాద్ పేట, ముక్కడి పేట ప్రాంతాలలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు ఇంటిలో మురుగు కాలువలో వేయద్దు.. చెత్త బండికే ఇవ్వండి అంటూ చెత్త బండ్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేకంగా చేపడుతూనే దైవందిన రోజువారీ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించాలన్నారు. మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. రాష్ట్రంలోనే హిందూపురం పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్ది ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బంది పని చేయాలని సూచించారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ తదితర ప్రదేశాల్లో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉ ఉండాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా నిర్మించే దిశగా అడుగులు వేద్దామన్నారు. ఒక్కో నెల ఒక్కో రకంగా స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పట్టడాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుదామన్నారు. అనంతరం అధికారులు, ప్రజలు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జేపికె రాము, మున్సిపల్ డిఈ మోహన్, ఎఈలు శంకర్, జనార్ధన్, అకౌంట్స్ ప్రత్యేక అధికారి శోభన్ రెడ్డి, మెప్మా డిఎంసి గంగులయ్య, సిఓలతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు అన్వర్, దుర్గా నవీన్, అమర్నాథ్, రాఘవేంద్ర, సతీష్ కుమార్, మంజుళ, మున్సిపల్ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నుండి మహా కుంభమేళా ప్రయాగరాజ్ కు వెళ్లే భక్తుల సౌకర్యం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు లను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రామసుబ్బయ్య, మెకానికల్ ఇంజనీర్ నిశాంత్, ట్రాఫిక్ సూపర్ వైజాలర్ ఎస్.ఆర్.నాయక్ తెలిపారు. ఈ మేరకు శనివారం సంబంధిత బస్సులను భక్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ కూడా మహాకుంభమేళాకు ప్రత్యేక బస్సు ను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టికెట్లు కావాల్సిన భక్తులు ఆర్టీసీ అధికారులను సంప్రదించి పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని హిందూపురం పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత-ఎంవిఐ జయ శ్రీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మోటర్ వెహికల్ ఇన్స్ పెక్టర్ జయశ్రీ విద్యార్థులకు సూచించారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శనివారం హిందూపురం రూరల్ మండలం ఎల్.ఆర్.జి విద్యాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంవిఐ జయశ్రీ, అసిస్టెంట్ ఎంవిఐ ఉదయ్ కుమార్ నాయుడు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు రహదారుల భద్రత గురించి, ట్రాఫిక్ నిబంధనల గురించి అమ్మ నాన్నలతో పాటు పెద్దలకు వివరించి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. పెద్దలు ఇంటి నుంచి ద్విచక్ర వాహనంలో బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వెళ్లే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. అవగాహన లేకుండా ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలు జరిగితే మీతో పాటు మీ తల్లిదండ్రులకు సైతం శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. రహదారుల భద్రతా విషయంలో చట్టాలు కఠినంగా ఉన్నాయని, ఆ చట్టాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించి, తప్పనిసరిగా జాతీయ రహదారి భద్రత చట్టాలను అనుసరించే విధంగా తమ పెద్దలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో సంజీవరెడ్డి, పీడీలు విజయ భాస్కర్ రెడ్డి, హరీష్, హరీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## "పరిశుభ్రత"లో ఇక నుంచి కఠినంగా ఉంటాం

### - స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
### - ప్రజలు బాధ్యత తీసుకుంటేనే స్వచ్ఛ అనంత నగరం సాధ్యం

ప్రజాభూమి, అనంతపురము



స్వచ్ఛ అనంతను చూడాలంటే ప్రజలు కచ్చితంగా సహకరించాల్సి ఉంటుందని, పరిశుభ్రత విషయంలో ఇకనుంచి కాస్త కఠినంగానే వ్యవహరిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్వర్ణ ఆంధ్రా–స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం 1వ వార్డులో పర్యటించారు. ఎర్రనేల కొట్టాల, మహాత్మా గాంధీ కాలనీలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇతర అధికారులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా అక్కడి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీలో పరిశుభ్రత చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచనలు చేశారు. మహాత్మా గాంధీ కాలనీలోని ఆయుష్మాన్ సెంటర్ వద్ద మొక్కలు కూడా నాటి నీరు పోశారు. తాము మొక్కలు నాటి వెళ్లిన తర్వాత వాటిని సంరక్షించే బాధ్యతను స్థానికులే తీసుకోవాలన్నారు. ఆ తర్వాత స్వచ్ఛ అనంత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తామంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రతలో అనంతను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తే కొంత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లాలు, బాబా ఫక్రుద్దీన్, బాలాంజనేయులు, 1వ డివిజన్ టిడిపి నాయకులు జోగి రాజేంద్ర, చంద్రమౌళి, ఖాదర్, శ్రీనివాసులు, వైకుంఠం రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతోత్సవాలు

### - సేవాగడ్ లో భోజనశాలను త్వరగా పూర్తి చేస్తాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.
### - సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ బాటలో ప్రతి ఒక్కరు నడవాలి : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ వెలసిన సేవాగడ్ పవిత్రమైన, ముఖ్యమైన స్థలమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పేర్కొన్నారు. శనివారం గుత్తి మండలం సేవాగడ్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను స్థానిక పండుగగా ప్రకటించి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారని, అందుకనుగుణంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వం జయంతి ఉత్సవాల కోసం రూ.50 లక్షలను మంజూరు చేసిందని, ఉత్సవాల నిర్వహణకు పెట్టిన ఖర్చు అంతా అందిస్తామన్నారు. దేశంలో బంజారాలు వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారి స్వస్థలం గుత్తి మండలం సేవాగడ్ లో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. సేవాగడ్ దేశంలో ముఖ్యమైన, పవిత్రమైన స్థలమన్నారు. సేవాగడ్ లో భోజనశాల ఏర్పాటుకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించడం జరిగిందని, భోజనశాలను త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. కర్ణాటక, ఇతర ప్రాంతాల్లో కూడా బంజారాలు ఉన్నారని, వారు అందరితో మంచి సంతృప్తికర సంబంధాలు కలిగి ఉంటారని, వారు కష్టపడి చదివి పరీక్షలు రాసి ఉద్యోగాలు సంపాదిస్తారని, అయినా వారి మూల స్థలాన్ని వారు మర్చిపోయేవారు కాదన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పండుగ వాతావరణంలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రకటించారని, సేవాలాల్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. వారు చూపిన బాటలో నడవాలని ఈ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భారతదేశాన్ని సనాతన ధర్మానికి పుణ్యభూమి, కర్మభూమిగా కొలుస్తున్నామని, వందల ఏళ్ల కిందటే సంప్రదాయాన్ని గౌరవించడం కోసం గురజాడ అప్పారావు, రాజా రామ్మోహన్రావు, జ్యోతిబాపూలే, పుట్టపర్తి సత్యసాయి బాబా, తదితరుల చరిత్రను తెలుసుకున్నామని, వారి కోవలోనే సంత్ సేవాలాల్ మహరాజ్ ఆనాడే జంతుబలులు ఇవ్వకూడదని, దురాచారాలు మానుకోవాలని పిలుపునిచ్చారని, అలాంటి మహనీయుని ఆలోచనలను మనం కొలుచుకోవాలన్నారు. సేవాగడ్ మంచి పుణ్యస్థలం అని, ఇక్కడ భోజనశాల కోసం 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ప్రభుత్వం గిరిజన జాతి అభివృద్ధికి అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. గిరిజనుల పిల్లలందరినీ తల్లిదండ్రులు బాగా చదివించుకోవాలన్నారు.

అనంతరం సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను బాగా చేసిన ఆర్డీఓ, డిఎస్పీ, డిఎల్డివో, డిటిడబ్ల్యూఓ, ఎంపిడిఓ, తహసీల్దార్ లు, ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్కో డిఈలను, సిడిపిఓ, సిఐ, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా కలెక్టర్, ఎంపీ శాలువాలు కప్పి సన్మానించారు. తదనంతరం జిల్లా కలెక్టర్, ఎంపిలను సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, డిఎస్పీ శ్రీనివాస్, డిఎల్డివో విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ జగన్నాథరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్, వైస్ ప్రెసిడెంట్ కేశవ నాయక్, జనరల్ సెక్రెటరీ అస్వర్త నాయక్, ట్రెజరర్ ముని నాయక్, ఎంపిడిఓ ప్రభాకర్, తహసీల్దార్ ఓబులేసు, ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్కో డిఈలను, సిడిపిఓ, సిఐ, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ నిర్వహణ

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలములోని పరంపూడి అంకంపాలెం సచివాలయం పరిధిలో స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్ కార్యక్రమము జరిగినది.సదరు కార్యక్రమమునకు మండల ప్రత్యేక అధికారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి జంగారెడ్డిగూడెం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విస్తరణాధికారి పి ఆర్ అండ్ ఆర్ డి మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీటీసీ నాలి శ్రీను కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలములోని అన్ని పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో వెంకటలక్ష్మి తెలిపారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో చెన్నా రాయుడు సేవ

ప్రజా భూమి, కామవరపుకోట



స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం చెన్నారాయుడు సేవ వైభవంగా జరిగింది. స్థానికులు వెలుగు వీరాంజనేయులు ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారాయుడి దైవాలకు, అంకమ్మ తల్లి పెట్టెలకు ప్రత్యేక పూజలు చేశారు. కత్తి సేవ, వీర తాళ్లతో సేవ చేశారు. అనంతరం గ్రామోత్సవం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో సేవలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, కామవరపుకోట



అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా శనివారం ఉదయం స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అభిషేకాల కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో అభిషేకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరగాన శ్రీనివాస్, కడిపి పాపారావు, కేసరి రఘుపతి రెడ్డి, మున్నంగి శ్రీనివాస్, కానూరు సతీష్, వీరామళ్ళ మధు చేబోలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు.


ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఆదివాసి గిరిజన లంబాడి ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోయ రాజమండ్రి లోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో శనివారం సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీ లంబాడి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం జయంతోత్సవాలను నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేకంగా తయారు చేసిన భోగి బండారు నివేదించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగ్గులోతు మోహన్ రావు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ హిందూ మతం గొప్పతనాన్ని బంజారాలకు తెలియపరచడానికి బళ్లారి ప్రాంతంలో ఫిబ్రవరి 15, 1739లో భీమా నాయక్, ధర్మణి మాతకు జన్మించారని చెప్పారు. తొలిసారిగా ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని, ఏడాది పొడవునా స్మారకోత్సవాన్ని భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని జరిపినట్లు గుర్తు చేశారు. ఆనాటి బంజారా సమాజంలో ప్రబలంగా ఉన్న అపోహలను, మూఢనమ్మకాలను తొలగించి, బంజారాల అభివృద్ధికి కృషి చేసిన సంఘసంస్కర్త సేవాలాల్ అని కొనియాడారు. బంజారాల సంచార జీవన విధానంలో సంస్కరణలు తీసుకువచ్చి, సంచార జీవనం నుంచి స్థిర నివాసం కోసం తండా వ్యవస్థ మీద అవగాహన కల్పించి, తండాలని ఏర్పాటు చేసిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ధారావత్ శ్రీను, బానోతు బాబురావు, ధారావత్ ప్రసన్న దేవి, కమిటీ సభ్యులు బానోతు కృష్ణ నాయక్, బానోతు పాపారావు, బాదావత్ వీరన్న, భుక్యా దుర్గారావు, భుక్యా రమేష్, గుగ్గులోతు బాలరాజు, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పియువిఎన్. మనేంద్రరావు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం సందర్భంగా ప్రిన్సిపాల్ మనేంద్ర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం కళాశాల,దాని పరిసర ప్రాంతాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా తడి చెత్త పొడి చెత్త మరియు హానికరమైన చెత్త వేయుటకు ఆకుపచ్చ, నీలి మరియు ఎరుపు రంగు డబ్బాలను ఏర్పాటు చేసామని అన్నారు. కళాశాల, పరిసర ప్రాంతాలలో చెత్తను ఏ విధంగా వేరు చేయాలి అనే అంశంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త నుంచి సేంద్రియ ఎరువును తయారు చేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు ఏర్పరిచి విద్యార్థులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు, సిబ్బందిచే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మి, బుట్టాయగూడెం తహసిల్దార్ పివి.చలపతిరావు, ఎస్ ఐ దుర్గా మహేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ అక్కులన్న, నోడల్ ఆఫీసర్ వి.శ్రీనివాస్, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది,కళాశాల సిబ్బంది గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్వేదిగూడెంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని అంతర్వేదిగూడెంలో ప్రమాదవశాత్తు తాటాకిల్లు అగ్నికి ఆహుతయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చోడెం రాంపండు, దీపికలకు చెందిన తాటాకిల్లు శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైపోయింది. గ్రామస్తులు మంటలను అదుపులోకి తీసుకొచ్చి, ప్రమాద తీవ్రతను తగ్గించారు. రాంపండుకు చెందిన ఇల్లు, ఇంటి సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలి బూడిద అయ్యాయి. ప్రభుత్వం రాంపండు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

### - పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిక్షించుకోవాలని, జాతరలు,ఉత్సవాల వంటి కార్యక్రమాలను సామూహికంగా జరుపుకోవాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. మండలంలోని కామవరంలో ఈనెల 12వ తేదీ నుండి జరుగుతున్న శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి,దుర్గాదేవి, నాగమ్మ తల్లి ,గద్దిరాజుల మాఘ శుద్ధి పౌర్ణమి జాతర మహోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బాలరాజు శనివారం కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వర్సా పుల్లారావు ఆధ్వర్యంలో అమ్మవార్ల దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వాళ్ళ తీర్థ ప్రసాదాలు, స్వీకరించారు. అనంతరం అందరితో కలిసి గిరిజన సంప్రదాయా రేల రేల.. కొమ్ము నృత్యం చేసి, అలరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని అన్నారు. అమ్మవార్ల ఆజ్ఞ మేరకు ఆలయ అభివృద్ధికి వ్యక్తిగతంగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వెదురువనంలో కొలువై ఉన్న కోయ రాజులు, కొండరాజులు, కులదైవంకు అన్న సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు, కృష్ణ , రాజు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## జడ్పి హై స్కూల్ కి కూల్ వాటర్ క్యాన్లు బహుకరణ క్యాన్ల వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



నూఫ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నూప అనిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కూల్ వాటర్ క్యాన్లను శనివారం వితరణగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా నూప ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ వేసవికాలం సంభవించడంతో ఎండలను దృష్టిలో పెట్టుకొని ఎవరు కూడా డీహైడ్రేషన్ బారిన పడకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కూల్ వాటర్ క్యాన్లని పాఠశాలకు ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ బాబురావు, అసిస్టెంట్ సెక్రటరీ కారం రాము, సీనియర్ ఉపాధ్యాయులు శిరమయ్య, డివి వి,శేఖర్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల అంటువ్యాధుల విజృంభణకు కారణాలు అవుతాయని, పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం అన్నారు. చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంని శనివారం నిర్వహించారు. చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం మరియు స్వచ్ఛతా కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా విభాగ వాలంటీర్లు తో కలిసి విద్యార్థినీ విద్యార్థులు చింతూరు బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలిగించి బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యం శేఖర్, జి. వెంకటరావు,ఆర్ చి హెచ్ నాగేశ్వరరావు, డాక్టర్ వై పద్మ, కె శకుంతల, జి. హారతి, యస్ అప్పనమ్మ, కె శైలజ, యం. నాగమోహన్ రావు, సి హెచ్ రాజబాబు, కె శ్రీలక్ష్మి, యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.సాయికుమార్ , బి శ్రీనివాసరావు, నూనె రమేష్, వి. శీనయ్య, సుబ్బారావు, మంగయ్య, కన్నయ్య తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దివిస్ లేబరేటరీ సౌజన్యంతో 20 లక్షల విలువ చేసే ఫర్నిచర్, కంప్యూటర్ లాబరేటరీ, ఆర్వో వాటర్ ప్లాంట్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్నం పాతగేయ క్షేత్రం పక్కన ఉన్నప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఆర్.సుధాకర్ హెచ్.ఆర్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్,బి.వేణుబాబు వెల్ఫేర్ ఆఫీసర్ చేతుల మీదుగా 20 లక్షల విలువ చేసే ఫర్నిచర్, కంప్యూటర్ లాబరేటరీ, వెయ్యి లీటర్ల ఆరో ప్లాంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దివిస్ లాబరేటరీ హెచ్.ఆర్ డిపార్ట్మెంట్ సీనియర్ ఆర్.సుధాకర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ప్రభుత్వ ప్రతి కళాశాల నందు ఎడ్యుకేషన్ అండ్ డ్రింకింగ్ వాటర్ పై సమగ్ర అవగాహనతో ఏ ఏ వసతులు లేక ఆయా కళాశాలలు ఇబ్బంది పడుతున్నారో ఆ కళాశాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు గాను మరియు ఈ డిగ్రీ ప్రభుత్వ కళాశాల కొత్తగా నిర్మించాలని తెలుసుకుని కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ మొత్తం అందించడం జరుగుతుందని సుమారు ఇప్పటివరకు 20,00,000/- ఖర్చు చేయడం జరిగిందని మరలా కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుభాషిని మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కావలసిన అన్ని వసతులు దివిస్ లేబరేటరీ వారు అందజేశారని క్లాస్ రూమ్ లేబరేటరీ, సిస్టమ్స్, క్లాస్ రూమ్ బెంచెస్, 1000 లీటర్స్ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని అలాగే కెమికల్ లాబరేటరీ కాంపౌండ్ హాల్ త్వరలో నిర్మిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.సుధాకర్ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్, బి.వాసుబాబు వెల్ఫేర్ ఆఫీసర్ దివిస్,డాక్టర్ పి.సుభాషిని ప్రిన్సిపల్, ఆనంద్,కృష్ణ ప్రసాద్, ఉషశ్రీ, కాలేజీ సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పాతగయ క్షేత్రంలో ఉండి లెక్కింపులో స్వామివారి ఆదాయం రూ.1161659

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా శ్రీ రాజరాజేశ్వరి ఉమాకుటేశ్వర స్వామి వారి రెండవ కాశీగా పిలవబడుతున్న పాతగయ క్షేత్రంలో శనివారం ఉదయం 10 గంటల నుండి శ్రీ కుక్కుటేశ్వరస్వామి వారి దేవస్థానం, పాదగయా క్షేత్రంపిఠాపురం నందు దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత తనిఖీదారు శ్రీ వడ్డీ ఫణీంద్ర కుమార్ సమక్షంలో దేవస్థాన సిబ్బంది, సేవ సంఘుల భక్తులు, పుర ప్రముఖులు, బ్యాంక్ సిబ్బంది చే హుండీలు లెక్కించగా నోట్లు రూ 10,42,690/- మరియుం చిల్లర రూ: 118960-00 వెరసి రూ : 1161650/- ఆదాయం సమకురిందని దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వాహణాధికారి శ్రీ కట్నాం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల

ప్రజాభూమి, రంగంపేట



దాతృత్వాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. రంగంపేట మండలం, సింగంపల్లి గ్రామం, సి పి రెడ్డి నగర్ లో ఇటీవల హఠాత్తుగా గుండెపోటుతో మరణించిన షేక్ నాగూర్ కుటుంబాన్ని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నేతృత్వంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు లు సందర్శించి నాగూర్ భార్య మున్ని, వారి పిల్లలు సలీం, రియాన్ లను కలిసి 50 కేజీల బియ్యం కొంత నగదును బాధిత కుటుంబానికి సహకారంగా అందించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ నాగూర్ ఆటో కార్మికుడిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని సాదుకుంటూ జీవిస్తున్నారని, వారు నిరుపేదలని, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సాధించిన సీపీ రెడ్డి నగర్ లో చిన్న గుడిసె వేసుకొని జీవిస్తున్నారన్నారు. అతను హఠాత్తుగా మరణించడంతో వారి కుటుంబం రోడ్డున పడిందన్నారు. ఏపీ ఆర్ సి ఎస్, ఏ ఐ ఎఫ్ టు యు సంఘాల నాయకులు 50 కేజీలు బియ్యం, కొంత నగదును జమ చేసి వారి కుటుంబానికి సహకారంగా ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ దాతృత్వంతో ఆపదలో ఉన్న వారికి సహకరించే మనసు కలిగి ఉండాలి అన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, విడో పెన్షన్ ఇప్పిచ్చి, ఆర్థిక సహకారాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశట్ సురేష్, చెక్కా సత్తిబాబు, వల్లూరి సత్తిబాబు, రాయుడు కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 18న వాహనాలకు బహిరంగ వేలం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 18వ తేదీన స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రామ్ మోహన్ శనివారం తెలిపారు. ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలం ముగిసిన అనంతరం హెచ్చు పాటదారులకు వాహనాలను ఇవ్వడంతో పాటు నిబంధనల మేరకు వాహనాలకు నూతన రికార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఆదర్శ భావన నిర్మాణం కార్మికుల భవనానికి చిలుకూరిరామ్ కుమార్ వితరణ తో కరెంట్ మీటర్






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఆదర్శ భవన నిర్మాణ కార్మికుల ను భారతీయ జనతా పార్టీ జిల్లా పూర్వదక్షులు చిలుకూరి.రామ్ కుమార్ కలవడం జరిగింది. వారు పది సంవత్సరాల నుండి కరెంట్ కనెక్షన్ లేక ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాన్ని యువమోర్చా అధ్యక్షులు గరికి.నాగు రామ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళితే వారి స్వంత నిధులతో నేను కరెంట్ వేయిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నీలి.సురేష్ యువ మోర్చా అధ్యక్షుడు గరికి.నాగు మండల ప్రధాన కార్యదర్శి కర్రేడ్ల.ఏసుబాబు పూర్వ అధ్యక్షులు కూరాకుల.రాజా సీనియర్ నాయకులు. బండారు సూరిబాబు అడపా శివప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పన్ను బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచండి

### రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




మొండిబకాయిదారులకు నోటీసులు ఇచ్చి, పన్ను వసూళ్లు రాబట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం కమిషనర్ డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఇతర రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అడ్మిన్‌లతో రెవెన్యూ వసూళ్లపై సమీక్షించారు. రూ.కోట్ల మేర పేరుకుపోయిన మొండిబకాయిలపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే మార్చి నెలాఖరు నాటికి బకాయిలను పూర్తిగా వసూలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లదేనన్నారు. వెంటనే బకాయిదారులకు నోటీసులు ఇవ్వాలని, నోటీసులు ఇచ్చినా స్పందించని వారి మంచినీటి కుళాయిలు కట్ చేయాలని తెలిపారు. పన్నుల వసూలులో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అడ్మిన్‌లు బాధ్యతగా వ్యవహరించాలని, లేకుంటే షోకాజ్‌నోటీసులు అందించడంతో పాటు, అవసరమైతే సస్పెన్షన్ వేటు కూడా వేస్తామని హెచ్చరించారు.

## యనమలకు జై కొట్టిన కౌన్సిలర్లు దాడిశెట్టి రాజా పై ధ్వజమెత్తిన పురపాలకులు

ప్రజాభూమి తుని



పిల్ల కాకి ఏమి తెలుసు ఉండేలు దెబ్బ. నీవు నేర్పిన విద్యే నీరాక్ష ఆనాడు అధికారం ఉన్నదన్న దురంహకారంతో కౌన్సిలర్లను చీపురుపుల్లలా చూసిన ఓ..దాడిశెట్టి రాజా ఇప్పుడు తెలిసిందా కౌన్సిలర్ విలువేంటో..ఇవన్నీ పసుపు కండువాలు కప్పుకున్న వైకాపా కౌన్సిలర్ల భావోద్వేగం.ఎట్టెట్టా బెదిరింపులు కిడ్నాప్ లు, అవసరమైతే పోలీసులను ఉసిగొల్పి అరాచకాల సృష్టి కర్తగా పేరిన్నకగన్న నీ నోటించి ఏటేటి తెలుగు దేశం నాయకులు తమను బెదిరించారా.. రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని బెదిరించారా..అది వారి నైజం కాదు ఇది నీ సంస్కృతి, ఆ మాటలు అనే నైతిక నీకెక్కడా అంటూ ప్రశ్నించారూ తెలుగు దేశం పార్టీలో చేరిన కౌన్సిలర్లు...ఇంత వరకు నీ నియంత పాలన చూశామని ఇప్పుడు మకుటం లేని మహారాజు లాంటి యనమల నాయకత్వంలో పని చేసే అవకాశం దొరకడం ఆల్ హ్యాపీ గా ఉందని కౌన్సిలర్లు ఆనందం వ్యక్తం చేసారు.మొన్నటి మొన్న ముగ్గురు కౌన్సిలర్లు టీడీపీ తీర్థం తీసుకోగా నిన్న ఇద్దరూ ఇవాళ మరో ఆరుగురు కౌన్సిలర్లు తెలుగు దేశం పార్టీలో చేరారు.బుద్దిగ,వెంకట దారేష్,ఆచంట వెంకట సూర్య,రాసబోయిన అప్పయ్య,పులి సత్యనారాయణ, రాజేశ్వరి,వనజ తదితరులకు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు కండువాలు కప్పి కూటమి లో చేరారు.

ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు ఇనుగంటిసత్యనారాయణ,యనమల రాజేష్, సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్,మల్ల గణేష్,కుసుమంచి సత్యనారాయణ,నార్ల రత్నాజీ, దంతులూరి శ్రీనివాసరాజు, దంతులూరి బాబు, సిద్దాంతపు సత్తిబాబు, కూరపాటి రఘు పాల్గొన్నారు

## మృతి చెందిన లారీ డ్రైవర్ నాగులపల్లి రామాంజి కుటుంబానికి 53000 ఆర్థిక సహాయం అందించిన లారీ ఓనర్స్ అసోసియేషన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ నాగులపల్లి రామాంజి ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో 53,000 వేల రూపాయలు వారి చేతుల మీదుగా రామాంజి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కొంత మొత్తం సహాయం చేయాలని అసోసియేషన్ సభ్యులందరికీ తెలియజేయడంతో వారందరూ సహకారంతో శనివారం వారి కుటుంబానికి 53000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాంబాబు, ఎం కె వి వర్మ, సుంకర శ్రీను, గండి చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఇకనుంచి ప్రతి మూడో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

ప్రజా భూమి జగ్గంపేట



ఏపీలో ప్రతి మూడో శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలంటూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. ఈ సమావేశానికి ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పటివరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం రోజు మొత్తం ఉండడంతో పాఠశాల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడేవి. ఇప్పుడు ఇబ్బంది లేకుండా మధ్యాహ్నం నుంచి సగం రోజు నిర్వహించాలని నిర్ణయించింది

## 144 సంవత్సరాలకు వచ్చే మహా కుంభమేళ రండి గంగాదేవిని దర్శించండి పుణ్య స్థానాలు చేయండి.

### చేసిన పాపాలు హరిస్తాయని ఒక మూడు నమ్మకం కాదు నిజం అంట. అల్లవరం నగేష్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ పదో వార్డు అల్లవరపునగేష్ బృందం ఈ మధ్యకాలంలో 144 సంవత్సరాల మహా కుంభమేళా త్రివేణి సంగ మం పుణ్య స్థానాలు ఆచరించడానికి వెళ్లడంతో ఆనందాలకు అంతులేకుండగా ఉందని ప్రతి ఒక్కరుమహా కుంభమేళాకు రండి త్రివేణి సంగం మదిలో స్థానాలు ఆచరించండి. చేసిన పాపాలన్నీ తొలగి పోతాయి.ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో చాలా రద్దీగా ఉంది ప్రాణాల మీద ఆశ పెట్టుకుంటే ఎవరు స్థానాలకు వెళ్ళొద్దని సోషల్ మీడియాలో కొంచెం మంచి ఉంది కొన్ని చెడు ఉంది ఆలోచించండి. ఎలాంటి ఇబ్బంది లేదు.పిఠాపురం మున్సిపల్ పదో వార్డు కౌన్సిలర్ ఫోర్ లీడర్ మరియు మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి బృందం కాకినాడ జిల్లా పిఠాపురం అల్లవరపు నగేష్ మాట్లాడుతూ,ప్రపంచ మొత్తం ఉత్తరప్రదేశ్ వైపు



చూస్తుంది దానికి కారణం 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళ 2025 లో రావటం మనం ఈ సమయంలో వుండటం చాలా సంతోషంగా వుంది. అవకాశం వున్నవాళ్ళు ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి మళ్ళీ మరో రెండు తరాల తరువాత ఈ అవకాశం వస్తుంది.

ప్రస్తుతం సోషల్ మీడియాలో కుంభమేళా కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఇక్కడకు వచ్చేవారు చాలా మంది వస్తున్నారు ఇప్పటివరకు సుమారు 42 కోట్ల మంది వచ్చారు అని ప్రభుత్వం అంచనా వేస్తుంది. వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసింది. ఇక్కడ ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రచారం చేసే విధంగా ఏమి లేదు ప్రతీ ఒక్కరూ కుటుంబ సమేతంగా వచ్చి త్రివేణీ సంగమంలో పుణ్య స్థానాలు ఆచరించవచ్చు రద్దీ సాధారణంగా వుంది. మేము వచ్చి ఏటువంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్థానలు ఆచరించటం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి తెలుగు వారు ఎవరు వచ్చినా సెక్టర్ 10 లో పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ భాపనార్యుల సత్రం, బాపనార్యుల స్వగృహం మరియు శ్రీపాద శ్రీవల్లభ ఛాయా ఆశ్రమం హైద్రాబాద్ వారు మహా కుంభమేళకు వచ్చే భక్తులకు ఉచిత వసతి మరియు బోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. వారి వివరాలు కూడా మీకు తెలియచేస్తున్నాను ఈ బృందంలో పాల్గొన్న దాసరి కృష్ణ. వరద సత్తిబాబు, సూర్య ప్రకాష్, సురేష్ అర్జున్ రావు, శ్రీను. తదితరులుపాల్గొన్నారు.



## పేరా బత్తులను గెలిపించండి :క్యాడర్ కు యనమల రామకృష్ణుడు పిలుపు

పజాభూమి తుని



. ఏమర పాటు వద్దు..ఓటర్ల నమోదు నుంచి లగాయితూ ఇప్పటివరకు అన్ని దశల్లో కూటమి శ్రేణులు ప్రణాళికా యుతంగా పనిచేసారు.పోలింగ్ ప్రక్రియ తరుముకొస్తుంది.ఓటర్లంతా మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు వేసేలా చైతన్యం నింపాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు తేటగుంట క్యాంప్ కార్యాలయంలో అభ్యర్థి రాజశేఖర్,పరిశీలకురాలు సుంకర పావని, కూటమి నేతలు వెలుగుల గోపాలకృష్ణ,బోనం చినబాబు,లతో కలిసి కూటమి విస్తృత స్థాయి సమావేశం జరిగింది.సమావేశంలో యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, గాడి రాజబాబు, కేశవ, కుసుమంచి సత్యనారాయణ, యనమల సతిష్ చిటికెల శ్రీను, వెలగా కృష్ణారావు, సామినీడి కృష్ణార్జున, జాని,పోలిశెట్టి రామలింగేశ్వరరావు, గజ్జి అప్పలరాజు, పేరూరి కృష్ణ , కలగా శ్రీను, బుజ్జీ, నవీన్,ఖాతా గోపాల కృష్ణ, డాక్టర్ గంట్ల చిన్నారావు , బోనం చినబాబు,రాజశేఖు, కరపా అప్పారావు, రాము, వెలుగుల గోపాలా ఇనుగంటి సత్యనారాయణ, మళ్ళ గణేష్, చొక్కా అప్పారావు, అప్పన రమేష్ , కొయ్య కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో శ్రీ అన్నపూర్ణ ఆర్థో హాస్పిటల్స్ ప్రారంభం

### ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మొదట ప్రారంభంగా వైద్య పరీక్షలు నిర్వహించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొత్త కొండబాబు

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట వెంట్రా ప్రగడ వారి వీధిలో శనివారం ఉదయం 11:58 నిమిషాలకు శ్రీ అన్నపూర్ణ ఆర్థో హాస్పటల్ ప్రారంభం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ హాస్పిటల్ ప్రారంభ వైద్య పరీక్షలు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)కు



నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ ఆర్తో హాస్పిటల్స్ రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ జగ్గంపేట గ్రామానికి చెందిన డాక్టర్ వెంట్రాప్రగడ రామకృష్ణమూర్తి ఎమ్మెస్ ఆర్థో వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక్కడ అన్ని రకాల ఆర్థోపెడిక్ వైద్య పరీక్షలు, డిజిటల్ ఎక్సరే, అన్ని రకాల రక్త పరీక్షలు, ఆర్థోపెడిక్, జనరల్ వైద్యం అందిస్తామని డాక్టర్ రామకృష్ణమూర్తి తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కుంచె రాజా, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, సీనియర్ వైద్యులు డాక్టర్ గోలి శ్రీరాములు, ఆదిత్య హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బాల గంగాధర్ రావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొత్త భైరవ కృష్ణ, వెంట్రాప్రగడ రాధాకృష్ణారావు, వేములకొండ జోగారావు, బండారు రాజా జగ్గంపేట ప్రముఖులు, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో నాలుగో రోజు శివ కేశవుల ప్రతిష్టా మహోత్సవ పూజలు

### కోటిలింగేశ్వరుడికి క్షీరాదివాసం, నీరాజన మంత్రపుష్పాలువెంకటేశ్వరుడికిపద్మ పుష్పములతో యంత్రార్చన నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం

ప్రజా భూమి జగ్గంపేట

జ్యోతుల నెహ్రూ మణి దంపతులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు సునీత దంపతుల యాజమాన్య సంకల్పంతో ఇర్రిపాక గ్రామం లో హరిహర ఆలయ సముదాయం లో ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఐదు రోజుల పాటు శ్రీ వైఖానస భగవత్ శాస్త్ర ప్రకారముగా యువ బ్రహ్మ శ్రీమాన్ పాణి0గిపల్లి సత్య పవన్ కుమారాచార్యులు ఆధర్వ్యయ్య ములో జరపబడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమములో మూడవ రోజు 15/2/2025



విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం అగ్నిధ్యానము కుంభారాధనబీ పద్మ పుష్పముల తో యంత్రార్చన బీపారమాత్మిక విశేష పద్మపుష్పముల హెూమం చతుర్దశ కలశారాధన నవకలశారాధన.. విశేష స్నపనము క్షీరాధివాసం అధివాస ప్రధాన హెూమములు,సాయంత్రం యాగశాల కార్యక్రమములు అగ్ని ధ్యానం కుంభారాధన ...సర్వదైవత్య వైష్ణవ ప్రధాన హెూమములు క్షీరాధివాస గత స్వామి అర్చన అష్టమంగళ పంచాయుధ స్థాపన చతుర్వేద స్వస్తి నిరాజనం మంత్రపుష్పములు తీర్థ



ప్రసాదాలు పంపిణీ జరిగాయి. కోటిలింగేశ్వరుడికి వినాయకపూజ పుణ్యాహ వాచనము మండప పూజలు జలాధివాస హెూమాలు సాయంత్రం ఐదు గంటలకి కోటిలింగేశ్వర స్వామికి క్షీరాదివాసం నీరాజనం మంత్ర పుష్పాలు దర్బారు సేవ నాలుగో రోజు కార్యక్రమాలు జరిగాయి. ఫిబ్రవరి 17వ తేదీన అంగరంగ వైభవంగా శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో నాలుగో రోజు శివ కేశవుల ప్రతిష్టా మహోత్సవ పూజలు

### కోటిలింగేశ్వరుడికి క్షీరాదివాసం, నీరాజన మంత్రపుష్పాలువెంకటేశ్వరుడికిపద్మ పుష్పములతో యంత్రార్చన నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం

ప్రజా భూమి జగ్గంపేట





జ్యోతుల నెహ్రూ మణి దంపతులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు సునీత దంపతుల యాజమాన్య సంకల్పంతో ఇర్రిపాక గ్రామం లో హరిహర ఆలయ సముదాయం లో ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఐదు రోజుల పాటు శ్రీ వైఖానస భగవత్ శాస్త్ర ప్రకారముగా యువ బ్రహ్మ శ్రీమాన్ పాణి0గిపల్లి సత్య పవన్ కుమారాచార్యులు ఆధర్వ్యయ్యములో జరపబడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమములో మూడవ రోజు 15/2/2025 విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం అగ్నిధ్యానము కుంభారాధనబీ పద్మ పుష్పముల తో యంత్రార్చన బీపారమాత్మిక విశేష పద్మపుష్పముల హెూమం చతుర్దశ కలశారాధన నవకలశారాధన.. విశేష స్నపనము క్షీరాధివాసం అధివాస ప్రధాన హెూమములు,సాయంత్రం యాగశాల కార్యక్రమములు అగ్ని ధ్యానం కుంభారాధన ...సర్వదైవత్య వైష్ణవ ప్రధాన హెూమములు క్షీరాధివాస గత స్వామి అర్చన అష్టమంగళ పంచాయుధ స్థాపన చతుర్వేద స్వస్తి నిరాజనం మంత్రపుష్పములు తీర్థ ప్రసాదాలు పంపిణీ జరిగాయి. కోటిలింగేశ్వరుడికి వినాయకపూజ పుణ్యాహవాచనము మండప పూజలు జలాధివాస హెూమాలు సాయంత్రం ఐదు గంటలకి కోటిలింగేశ్వర స్వామికి క్షీరాదివాసం నీరాజనం మంత్ర పుష్పాలు దర్బారు సేవ నాలుగో రోజు కార్యక్రమాలు జరిగాయి. ఫిబ్రవరి 17వ తేదీన అంగరంగ వైభవంగా శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో పుల్వామా ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయి అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు




ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ సి సి.7 ఎన్ఎస్ ఎస్.యూనిట్ ఆధ్వర్యం లో పుల్వామా ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయి అమరులైన వీర జవాన్లకు ఘన నివాళి అర్పించారు.బ్లాక్ డే సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ డాక్టర్ అదిమూలపు సురేష్ గారు పాల్గొని ముష్కరుల దాడి లో ప్రాణాలు అర్పించిన 40 మంది అమర వీరులకు.శ్రద్ధాంజలిఘటించారు.వారి ఆత్మ శాంతిచేకూర్చాలని భగవంతుని కోరారు.గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బ్లాక్ డే ని నిర్వహించ ఎన్ సి సి ఎన్నో కాంపిటేషన్ అనీల్ మరియు ఎన్.సిసి .ఎన్ఎస్ఎస్. కాడేట్లనుఅభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ సాధు నాయక్, సత్యనారాయణ,వేంకటేశ్వర్లు, ఎస్ పి ఓ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు,అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు ఎన్ సి సి ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను వెట్టిచాకిరీ చేయిస్తే క్రిమినల్ కేసులు: తహసీల్దార్ చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం చిన్నపిల్లలతో, పెద్దలతో వెట్టి చాకిరీ చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మార్కాపురం మండల తహసిల్దార్. చిరంజీవి అన్నారు. బంగారు. బాల్యం కార్యక్రమంలో భాగంగా వెట్టి చాకిరి నిర్మూలనే ధ్యేయంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమం శనివారం మార్కాపురం కోర్టు సెంటర్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఐ జె ఎమ్, సార్డ్స్ సంస్థ, బాల ప్రకాశం,ఎ ఎస్ ఎస్ ఎల్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో వెట్టి చాకిరి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెట్టి చాకిరి నిర్మూలనపై ప్రచార వాహనం ద్వారా ప్రదర్శించిన డిజిటల్ రూపంలో డాక్యుమెంటరీ ని విద్యార్థులు ప్రజలు వీక్షించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరు సహకరించాలని కోరారు.

## కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి ని కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల

ప్రజాభూమి మార్కాపురం



ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజా శ్రీనివాస వర్మ ఒంగోలు. వచ్చిన సందర్భంగామార్కాపురం భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు. బొంతల కృష్ణ .మర్యాద పూర్వక కలిశారు. అనంతరం మార్కాపురం పరిసర ప్రాంతంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు . ప్రధానంగా అసంపూర్తిగా మిగిలిన వెలుగొండ ప్రాజెక్టు2000 కోట్లు కేటాయించి త్వరితగతిన పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. సందిగ్ధ స్థితిలో ఉన్న మెడికల్ కళాశాల సమస్యను పరిష్కరించి పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వెనుకబడిన మార్కాపురం ను జిల్లాగా ప్రకటించి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విన్నవించారు. పశ్చిమ ప్రాంతంలో 60 వేల ఎకరాలు అసైన్మెంట్ భూమి అందుబాటులో కలదని యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు భారీ పరిశ్రమలు స్థాపించాలని జిల్లాలు రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉందని నూతన రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చూడాలనివినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే పరిశుభ్రత సాధ్యం

### - గండి దేవస్థానంలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర

ప్రజాభూమి, చక్రాయపేట



స్వచ్ఛతాతోనే పరిశుభ్రత సాధ్యమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ అన్నారు. శనివారం దేవస్థానంలో ఛైర్మన్ తో పాటు ఆలయ ఇఓ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి, పరిశుభ్రత చేశారు. అలాగే ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, మాజీ బోర్డు సభ్యులు బ్రహ్మానందరెడ్డి, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు సచివాలయ ఏ.ఎన్.ఎం.లకు ప్రమోషన్

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఏఎన్ఎం నర్సులకు ప్రమోషన్లు వచ్చినట్లు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. వీరిలో నల్లబల్లకు సచివాలయ ఏఎన్ఎం సరోజినీ దేవి వివిఎన్ పల్లె మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి, ముద్దనూరు సచివాలయం1 లో విధులు నిర్వహిస్తున్న లలిత కుమారి ఇదే మండలానికి సంబంధించిన యామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ కు, అలాగే యామవరం సచివాలయం లో విధులు నిర్వహిస్తున్న ఏసుదాసు కుమారి కి సింహాద్రిపురం మండలానికి బదిలీపై అలాగే గ్రేడ్ 3 ప్రమోషన్ పై వెళుతున్నట్లు తెలిసింది

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంమండలంనాయుడుపల్లి ఎస్సీ కాలనీ నందు, ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్ర,. స్వచ్ఛఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోవిద్యార్థులచే ర్యాలీ నిర్వహించి. అనంతరం గ్రామం స్వచ్ఛత కలిగి ఉండాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జీవరత్నం, వెలుగు ఏపిఎం పిచ్చయ్య, పంచాయతీ సెక్రెటరీ, సుబ్బారావు సర్పంచ్, మౌళి అరుణ గ్రామ పెద్దలు, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టుకు రూ. 2,000 కోట్లు కేటాయించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ 17 వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి.**

ప్రజాభూమి, మార్కాపురం.

మార్కాపురం నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు వచ్చే బడ్జెట్లో రెండువేల కోట్ల నుకేటాయించాలని, అలాగే ముంపుగ్రామాలబాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 17 వ తేదీ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం, కనిగిరి ఆర్డిఓ కార్యాలయాల. వద్దసిపిఐఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం ఉదయం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో పార్టీ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం పాలకుల నిర్లక్ష్యానికి




గురవుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పునరావాస చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారువర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ.. మరోవైపు. గత్యంతరంలేక ఆత్మహత్యలకుపాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రకాశంలో ఉపాధి అవకాశాలు. లేకపోవడంతోవ్యవసాయ కూలీలు ఇతర జిల్లాలకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. హనుమారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రాంతం ఏదైనా ఉందంటే అది ఒక్క పశ్చిమ ప్రకాశం మాత్రమేనని అన్నారు. ఈ విషయాన్ని మేము తేలిగ్గా చెప్పడం లేదని, శాటిలైట్ ద్వారా ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని ఆయన అన్నారు.పాలకులు తిరోగమన విధానాల నేపథ్యంలో వ్యవసాయ రంగం కూడా నేడు తీవ్ర సంక్షోభంలోకి కురకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నెల 17 న వెలిగొండ ప్రాజెక్టు కోసం జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమారెడ్డి రైతు లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం నియోజకవర్గరైతుసంఘంఅధ్యక్షులు కొండయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం నుంచే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం :మేకల తిరుమలరెడ్డి

ప్రజా భూమి,రామచంద్రపురం

రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి మండల, డివిజన్, మునిసిపల్ స్థాయి వరకూ ప్రతి ఒక్కరూ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు అంకిత భావంతో భాగస్వాములు కావాలని అప్పుడే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ రామచంద్రపురం సాకారం అవుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్వగ్రామమైన రాయలచెరువు గ్రామ పంచాయ నందు సంబంధిత ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని అన్ని వర్గాల వారు అన్ని పంచాయతీలలో గ్రామాలలో ప్రభుత్వ




కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో పాల్గొని మండల వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతినెల మూడో శనివారం మనకి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక్కో రకమైనటువంటి థీమ్ తో,రెండో నెల ఫిబ్రవరి మాసంలో సోర్స్-రిసోర్స్ థీమ్ తో కార్యక్రమాన్ని మనం చేపడుతున్నామని, గత నెల నుండి ఈ కార్యక్రమం నిర్వహించు కుంటున్నామని పేర్కొన్నారు. తడి చెత్త - పొడి చెత్త పై ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త న తడి వేరు చేసి వారి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని, అందుకొరకు బుట్టలు అందిస్తున్నామని, అందని వారికి త్వరలో అందిస్తామని అన్నారు. తడి పొడి చెత్తంతా కలిపి ఒకే దాంట్లో వేస్తే వాటిని విడదీయడానికి చాలా ఇబ్బంది అవుతుందని, ప్లాస్టిక్ కవర్లు వాడితే అవి మట్టిలో కలిసిపోవని, అలాగే సంవత్సరాల తరబడి భూమి పొరల్లో ఉండిపోతాయని, తద్వారా పర్యావరణం దెబ్బ తింటుందని అన్నారు.ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ అవకాశాలు ఉన్నాయని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఉంటే చెత్త పేరుకుపోయి దోమలు ఈగలు పెరుగుతాయని, దోమల వల్ల మలేరియా డెంగ్యూ లాంటి పలు జ్వరాలు, టైఫాయిడ్ కలరా వంటి రోగాలు ప్రబలుతాయని తెలిపారు.

## ఒకరి నిర్లక్ష్యం మరికొందరికి ప్రమాదం

ప్రజాభూమి ముద్దనూరు

స్థానిక మేజర్ పంచాయతీ లో పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ ఇంటి లోని మట్టిని, రాళ్లను ఓ ట్రాక్టర్ తీసుకెళ్తూ రోడ్డుపై పడుతున్న నిర్లక్షంగా వెళ్తూ వీరి నిర్లక్ష్యం కొందరికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని అక్కడే చూస్తున్న స్థానికులు అనుకుంటున్నారు. అలాగే వీరు ఇలా ఓవర్ లోడ్ ను తీసుకెళ్లడం వల్ల ఆ మట్టి రాళ్లు మట్టిరహదారిలో నడిచే పాదాచారుల పైన పడి అవకాశం ఉంది అలాగే రహదారులపై పడి ద్విచక్ర వాహనాలు స్లిప్ అయ్యి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ట్రాక్టర్ ట్రాలీ కి మించి లోడు వేసుకొని వెళ్లకుండా తగినంత లోడ్ని తీసుకెళ్తే మంచిదని అనుకుంటున్నారు.



## బ్రతకాలనుకుంటే సిబ్బంది చంపుతారని భయం?

## డయాలసిస్ రోగులంటే అంత నిర్లక్ష్యమా ?

## బార్ ను తలపిస్తున్న డయాలసిస్ సెంటర్

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని దయాలసిస్ సెంటర్ బార్న్ తలపించేలా ఉందని, ఈ దయాలసిస్ సెంటర్లో రక్త శుద్ధి చేయించుకోవాలంటే సిబ్బంది నిర్లక్ష్యంతో బ్రతకాలని ఆశ కూడా రోజురోజుకు క్షీణించి పోతుందని దయాలసిస్ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తామంటే వారికి అంత అలుసా అని దయాలసిస్ రోగులు కన్నీటి పర్యంతమవు తున్నారు. దయాలసిస్ చేయించుకున్న తర్వాత ఆయాసం మరింత ఎక్కువ అవుతుందన్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి లో నెఫ్రో ప్లస్ అనే ప్రైవేటు సంస్థ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు దయాలసిస్ నిర్వహిస్తుంది. మూడు నెలల క్రితం ముందు వరకు ఈ దయాలసిస్ సెంటర్లో ట్రీట్మెంట్ బాగా చేస్తున్నా రని తెలిసి ప్రొద్దుటూరు, కడప, తాడిపత్రి సమీ పాన ఉన్న వారు కూడా ఇక్కడికి వచ్చి దయాలసి స్ చేసుకునేవారు కానీ దయాలసిస్ కేంద్రంలో కొత్త సిబ్బంది హాజరైనప్పటినుంచి రోగులను చిన్నచూ పు చూస్తూ మద్యం తాగుతూ మరి తమకు ట్రీట్మెంట్ చేస్తున్నారని రోగులు వాపోతున్నారు. రోగులు కావలసిన మందులు కూడా ఇవ్వకుండా బయట తెచ్చుకుంటే మీకు రక్తశుద్ధి చేస్తాం, లేకపో తే ఇంటికి పోండి దయాలసిస్ కేంద్రంలో ఎటువంటి మందులు లేవు అని సిబ్బంది బెదిరిస్తున్నారని రోగులు మీడియా ముందు వాపోయారు దీంతో విలేకరులు దయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించగా






మద్యం, బీరు బాటిళ్లు దర్శనమిచ్చాయి. సిబ్బంది ని ఏమిటని ప్రశ్నిస్తే తలతిక్కల సమాధానం చెబుతూ మీరు ఎవరు మమ్మల్ని అడిగేదానికని ఎదురు ప్రశ్న వేశారు. దయాలసిస్ రోగులకు ప్రభుత్వాలు పదివేల రూపాయల పింఛన్ వారికి నూతన దయాలసిస్ కేంద్రాలు, అలాగే మందులు ఆక్సిజన్ అన్ని ఏర్పాటు చేస్తున్నప్పటికీ దయాలసిస్ ఇంచార్జ్,సిబ్బంది కమిషన్కు కక్కుర్తి పడి బయట నుంచి తెచ్చుకోవాలని అనడం చాలా బాధాకరం. ఎన్ని రోజులు బ్రతుకుతామో తెలియని మాపై ఎందుకింత కఠినంగా వ్యవహరిస్తున్నారో తమకు అర్థం కావడం లేదు అని, దయాలసిస్ సెంటర్ కు రావాలంటే వారు చంపుతారేమో అని భయం కూడా వేస్తుందని వారు కన్నీటిపర్వతం అయ్యారు. గత రెండు నెలల నుంచి దయాలసిస్ రోగులు దాదాపు పది మంది చనిపోవడం చూస్తే వారి నిర్లక్ష్యంతోనే చనిపోయారని చెప్పవచ్చు అని కొందరి అభిప్రాయం ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న దయాలసిస్ సెంటర్ ఉద్యోగు లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో దయాలసిస్ సెంటర్ ముందు నిరసన వ్యక్తం చేస్తామని దయాలసిస్ రోగుల బంధువులు హెచ్చరించారు.

## మన ఊరిని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత

### ముని్సపాలిటీలోని చెత్తను కలిసికట్టుగా ఊడ్చి పారేద్దాం ముని్సపల్ ఛైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని , కలిసికట్టుగా మున్సిపాలిటీలోని చెత్తను ఊడ్చిపారేద్దామని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు గాంధీ సర్కిల్ సమీపంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కమిషనర్ రాముడు ఛైర్మన్ వరప్రసాద్ లు, కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది తో కలసి ప్రమాణం చేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా కొన్ని వీధులను చీపుర్లు చేత పట్టి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో




ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛత పరిశుభ్రత పచ్చదనం అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ప్రతి ఒక్కరు చెత్త బండికి అందించాలన్నారు. పనికిరాని వస్తువులను, కుళ్ళిపోయిన కూరగాయలు , పనికిరాని పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బండికి అందించాలన్నారు. ఈ సంవత్సరం కూడా పులివెందుల మున్సిపాలిటీకి అవార్డు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గోమాత కు ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర బసనపల్లి బసవన్న దేవాలయం వద్ద సకల దేవతల స్వరూపం గోమాత పూజ నిర్వహించారు. శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య కు అభిషేకాలు, నగర సంకీర్తన చేశారు. శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య భక్తమండలి పాల్గొని భజనలతో నగర సంకీర్తన చేయడం జరిగింది. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ప్రతినిధులు రవిశంకర్, ఏవి రామిరెడ్డి, నారాయణప్ప, బసప్ప, గంగాధరప్ప స్వామి, అశ్వతప్ప, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, మాజీ సర్పంచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమాభిమానాలతో వైద్యం అందించాలి

### - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమాభిమానాలతో వైద్యం అందించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్యం సరిగా లేకపోవడంతో ఆసుపత్రి సిబ్బందిపై మండిపడ్డారు. ఆసుపత్రిలోని రికార్డ్స్ ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమాభిమానాలతో వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. ఆసుపత్రిలో సరిగా పనిచేయకుంటే చర్యలు తప్పవని ఆసుపత్రి సిబ్బందిని హెచ్చరించారు.

## శ్రీశైలం కు పాదయాత్ర వెళ్తున్న స్వాములకు భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి, పులివెందుల



శ్రీశైలం కు పాదయాత్ర వెళ్తున్న శివ స్వాములకు అల్పాహారం భిక్ష శనివారం ఏపీ రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షుడు ఎం జి సతీష్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేశారు.పులివెందుల పట్టణంలోని కోతి సమాధి దగ్గర నుంచి ముద్దనూరు, జమ్మల మడుగు మీదగా శివ స్వాములు శ్రీశైలానికి తెల్లవారు జాము న బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి పాదయాత్రలో పాల్గొని శివ స్వాములకు ఎటు వంటి ఇబ్బందులు కలుగకుండా వారి పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని ఆ శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం,ఈ. కొత్తపల్లి పంచాయతీ, మొట్నూతలపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి క్షేత్రం లో శనివారం జరిగిన ధ్వజస్థంభం, నంది విగ్రహం,పార్వతి దేవి, ఆంజనే య స్వామి ,కుమారస్వామి,నవగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి (బ్రాహ్మణ పల్లి) పాల్గొని స్వామివారిలను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ క్షేత్రంలో కృష్ణ మందిర నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఇస్తామ ని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందుగా ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలవా తో, పూల హారంతో సత్కరించారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎస్.ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

: ఆదివారం స్థానిక శ్రీనివాస్ నగర్ లోని బాలాజీ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎస్.ఇర్ఫాన్ బాషా తెలిపారు. ఈ శిబిరంలో సాధారణ జబ్బులతో పాటు గుండె జబ్బులు, స్త్రీల వ్యాధులకు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరైన సలహాలు, మందులు అందజేస్తారని, బిపి, షుగర్, ఈసీజీ, టు డీ ఏకో పరీక్షలు, గుండె సంబంధిత సమస్యలున్న వారికి అవసరమైనచో ఖరీదైన యాంజియో గ్రాం పరీక్షలు కూడా చేయబడునని వివరించారు. సుప్రసిద్ధ వైద్యులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్య సేవకుడైన అందిస్తున్నారని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వాహనదారులు లైసెన్సు తప్పనిసరి కలిగి ఉండాలి

### - ఎస్సై తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని కడప రోడ్డు, హనుమాన్ జంక్షన్ సర్కిల్, తదితర ప్రాంతాలలో వాహనాలను సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్సులు బండిలో ఉండాలన్నారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు నజీర్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 19 నుంచి రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ నుంచి అందించనున్న రాయితీ రుణాలకు దరఖాస్తు చేసిన బీసీ, ఈ బీసీలకు ఈనెల 19వ తేదీ నుంచి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీన పోరుమామిళ్ల, రంగసముద్రం, అక్కల్ రెడ్డి పల్లె, సంచర్ల, కొరపాటి పల్లె, ముసల్ రెడ్డి పల్లె, దమ్మనపల్లె, పులివీడు, టీ చల్లగిరిగేల, రాజసాహెబ్ పేట, సిద్దవరం పంచాయతీ పరిధి దరఖాస్తుదారులకు, 20వ తేదీన టేకురుపేట చిన్న యరసాల, కవలకుంట్ల, తిమ్మారెడ్డి పల్లె, ఎస్వి రామాపురం, గానుగపెంట పంచాయతీ పరిధి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఫామ్ తో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ఇతర సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

### - జడ్పీ సీఇఓ ఓబులమ్మ

ప్రజాభూమి, వేంపల్లె



పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని జిల్లా జడ్పీ సిఇఓ ఓబులమ్మ అన్నారు. శనివారం స్థానిక అమ్మవారిశాల వీధిలో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణఆంధ్ర కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో పెరుకుపోయిన వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ కుళాయమ్మ, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ అధికారి సుబ్బారెడ్డి, ఏఓ సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది రఘునాథ్ రెడ్డి, మల్లికార్జున, వార్డుసభ్యుడు అంజీ, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత విధిగా పాటించాలి - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత విధిగా పాటించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు. శనివారం స్థానిక గోపవరం పంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, గోపవరం సర్పంచ్ మోషేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలిపారు. మన ఇంటి ముందర పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ అధికారులు, విద్యార్థులు, నాయకులు లక్ష్మిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దడంలో భాగస్వాములవ్వాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సిద్దేశ్వర రావు తెలిపారు. మండల పరిధిలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు నరసింహపురం గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత, పర్యావరణం పై అవగాహనను పెంపొందించే లక్ష్యంలో అందరూ ఐక్యంగా నిలవాలని, వ్యర్థాల నిర్వహణ మరియు బాధ్యతా యుతమైన పారవేసే విధానాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం నరసింహపురం గ్రామం అన్ని వీధులలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దడంలో తమ కృషిని కొనసాగిస్తామని పరిశుభ్రతను కాపాడుతామని మరియు సహజ మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామమోహన్ రెడ్డి, డాక్టర్ ఎం వి వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయ రెడ్డి శ్రీనివాసులు, డాక్టర్ కే సుబ్బరాయుడు, పెద్దశెట్టిపల్లె గ్రామ పంచాయతీ టిడిపి ఇన్చార్జి బోడెల బాబుల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కనుల పండుగగా దేవదేవుని కళ్యాణం

### కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు

### బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపం లో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకట రమణుని కళ్యాణం బ్రహ్మోత్సవాలలో భాగంగా కమనీయంగా నిర్వహించారు. బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పురోహితులు వరదా చార్యులు శ్రీదేవి భూదేవి వెంకట రమణుని కళ్యాణం మంత్రోచ్ఛారణలతో కన్నులపండువగా కళ్యాణాన్ని జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం మధ్యాహ్నం బి బి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, భూమిరెడ్డి బ్రదర్స్ చంద్ర ఓబులరెడ్డి , సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రహల్లాద రెడ్డి, ఇంద్ర కిరణ్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భాకరపేట గంగాభవాని విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపిపి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక పొట్టిపాడు రోడ్డులోని కాల్వకట్ట వద్ద శనివారం ఘనంగా శ్రీ భాకరపేట గంగాభవాని విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవాన్ని కార్యనిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ను వేద మంత్రోచ్చారణ, శాంతిపూజ, హోమాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు లక్ష్మిరెడ్డి, ఆవుల రాజేశ్వర్ రెడ్డి, గురివి రెడ్డి, రమణా రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, నాగిరెడ్డి, యుజిఎల్ శ్రీనివాసుల రెడ్డి, కాకిరేనిపల్లె గురివి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామ్ మోహన్, మైలవరంలోని భాకరాపేట, లింగారెడ్డి నగర్, ద్వారకా నగర్, భగత్ సింగ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

### - నిభంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

### - ఎస్సై తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



రోడ్డు భద్రత పై విద్యార్థులకు వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అవగాహన కల్పించారు. శనివారం స్థానిక ఆయా కళాశాలల్లో రోడ్డు బధ్రత నిభందనలు, పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించక పోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తున్న డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. రోడ్డు బధ్రత నిభందనలు పాటిస్తే ప్రమాదాలు నివారించ వచ్చని, ప్రతి ఒక్కరూ నిభందనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత మానవాళి మనుగడకు సూచిక

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర

ప్రజాభూమి, వేంపల్లె



స్వచ్ఛత మానవాళి మనుగడకు, మనో వికాసానికి ప్రధమ సూచిక అని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ సుధాకర్ వెల్లడించారు. శనివారం కళాశాలలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, ఇతర స్వచ్ఛతా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, నాగలక్ష్మిదేవి, శ్రీకాంత్ రెడ్డి, అరవింద్, రాజారెడ్డి, కేశమ్మ, ప్రసాద్, రేష్మ, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవం... పెద్దమ్మ తల్లి గ్రామోత్సవం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్ లో వున్న మహా మహిమాన్విత శక్తి స్వరూపిని పెద్దమ్మ తల్లి జన్మదిన వార్షికోత్సవ వేడుకలలో భాగంగా చివరిరోజు శనివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మూలవిరాట్టుకు ప్రత్యేక పుష్పాలంకరణ, పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. మద్యాహ్నం అమృతనగర్ ప్రజల సహకారంతో అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం అమృతనగర్ పురవీధులలో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన బాలమునిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:





కడప జిల్లా లో ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసి వారి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి తెలిపారు. పోరుమామిళ్ల సర్కిల్ కార్యాలయంలో శనివారం నిందితులను అరెస్టు చూపి వివరాలు వెల్లడించారు. పోరుమామిళ్ల ప్రాంతంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలపై విచారణ చేపట్టి శుక్రవారం ద్విచక్ర వాహనాలపై వస్తున్నాఇద్దరి పై అనుమానం వచ్చి విచారించగా అసలు విషయం బయటకు వచ్చింది.నిందితులు బ్రహ్మంగారిమఠం మండలం కు చెందినవారు. కడప జిల్లా, పోరుమామిళ్ల పలు ప్రాంతాల్లో దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో నిందితులు అంగీకరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

**- చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఏపి సమగ్రాభివృద్ధి వైపు పరుగులు**
**- చంద్రాయనిపల్లి లో చెన్నకేశవ స్వామినీ దర్శించుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి,బుక్క పట్నం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మన రాష్ట్రం స్వర్ణాంధ్ర సాధ్య మని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్క పట్నం మండలం చంద్రా యణపల్లి కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి తడకోత్సవ మహోత్సవ కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై స్వామి వారికి మొక్కు తీర్చుకున్నారు. అంతకు ముందు ఆలయ పూజరులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కి ఉరుములు కొడుతూ అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో ప్రగతి వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, టీడీపీ నాయకులు గంగాధర్ , కేశవ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో ఎంపీడీవో నరసింహామూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛసంస్థ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆదినారాయణ, ఎంపీడీవో నరసింహామూర్తి, ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ లు మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈ శనివారం చెత్త నుండి సంపద తయారీ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా క్లాప్ మిత్రలకు అందజేయాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచు కోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని వారు సూచించారు. ఈ విషయంపై విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర గొప్పది : గొర్తి వెంకట్**

ప్రజాభూమి, అనంతపురం



పరిశుభ్రతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర ప్రశంసనీయమని రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, పాల్తూరు మెయిన్ స్కూల్ హెచ్ఎం గొర్తి వెంకటస్వామి అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం పలు కార్యక్రమాలను చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ సందర్భంగా భారీ మానవహారం నిర్మించాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ చూపాలన్నారు. స్థానిక మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. మన ఇంటిని పరిశుభ్రంగా వుంచుకున్నట్టే పరిసరాల పరిశుభ్రతపై కూడా శ్రద్ధ చూపాలన్నారు.స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం పాల్తూరు మెయిన్ స్కూల్ ప్రాంగణాన్ని హెడ్మాస్టర్ గొర్తి వెంకటస్వామి స్వయంగా పరిశుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతీరోజు మన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని గొర్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ వితరణ

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక రామ్ నగర్ లోని రాస్ వికలాంగుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంకేసి సేవా సమితి అధ్యక్షుడు కమలనాథ్ ఆధ్వర్యంలో శనివారం తాగునీటి బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు జీవీ రమణ, తెలుగు వెలుగు టి.వి.రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా ఈ సంస్థ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పాఠశాలల విద్యార్థులకు, వికలాంగులకు వారి కనీస అవసరాలకు సరిపడు వస్తువులను అందిస్తున్నారన్నారు. అందులో భాగంగా రాస్ వికలాంగుల పాఠశాలలో గతంలో స్వచ్ఛమైన నీటి కోసం ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం పిల్లలు తాగడానికి వాటర్ బాటిల్ లేవని తెలిసి.. వాటిని అందించారన్నారు. ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది , విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాకే సుధాకర్, శంకర్ రెడ్డి, డిఓపి పవన్ లింగాల, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రపై చిత్రలేఖనం

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం ద్వారా అవగాహన నిర్వహించినట్లు డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ తెలిపారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు పెంపకం, నీటి సరఫరా, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై విధ్యార్థులు చిత్రలేఖనం వేశారు. వీరి పట్ల పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అలాగే డ్రాయింగ్ మాస్టర్ ని ప్రోత్సాహించారు.

# సమన్వయంతో కేసులను పరిష్కరిద్దాం-మార్చి 8 జాతీయ మెగా లోక్ అదాలత్

**-సమీక్షా సమావేశంలో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు సమన్వయంతో వ్యవహరించి కేసులను పరిష్కరిద్దామని అదనపు జిల్లా న్యాయమూర్తి కం పల్లె శైలజ సూచించారు. శనివారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ పై సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో తరహానే అందరూ సమిష్టిగా కేసులను అధికంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే పోలీస్ స్టేషన్ల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, లక్ష్యాలను మించి కేసులను పరిష్కరించాలని కోరారు. రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న ప్రతి కేసును పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పోలీసులు, న్యాయవాదుల పరిధిలో కేసు పరిష్కారం కానిపక్షంలో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముందస్తు లోక్ అదాలత్ ను నిర్వహించి కక్షిదారులతో నేరుగా చర్చించి నిబంధనలకు లోబడి కేసులను పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు పరిధిలో ఉన్న కేసులు, మునిసిపాలిటీ, ప్రమాద బీమా, రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను సైతం పరిష్కరించడం జరుగుతుందన్నారు. న్యాయవాదులు, అధికారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఒనగూరే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, జనార్ధన్ లతోపాటు న్యాయవాదులు పీవీ శ్రీనివాస్ రెడ్డి, సిద్ధూ, నాగేంద్ర, చిలమత్తూరు, లేపాక్షి, పరిగి మండలాల ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పొలాలను బీళ్ళుగా ఉంచరాదు:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

**.జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము










రైతులు తమ పంట పొలాలను బీడుగా ఉంచరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సూచించారు. ఆకాశవాణి అనంతపురం కేంద్రం ద్వారా శనివారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ డీఎల్ఆర్సి సమావేశ మందిరంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు తెలుగు తల్లి విగ్రహానికి స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి పూలమాలలు వేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్ల బండిపై జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన జి.ఎం. పవర్ సప్లయిస్, కోరమాండల్, గ్రోమోర్ కంపెనీ, అగ్రిమార్ట్, బయర్ కంపెనీల స్టాల్స్ ను, డ్రోన్ యంత్రాన్ని ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆ కంపెనీలు తయారు చేస్తున్న ఉత్పత్తుల ద్వారా రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారో జిల్లా కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షత వహించారు. అనంతపురము, ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ జి.నాగేశ్వర్రెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ.. రైతు లేనిదే రాజ్యం లేదని,గత 15 సంవత్సరాలుగా ఫిబ్రవరి 15వ తేదీన రైతు దినోత్సవాన్ని ఆకాశవాణి వారు నిరాఘాటంగా నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. మాట్లాడుతూ, తెలుగు తల్లి విగ్రహం నుండి సభా ప్రాంగణానికి ఎడ్ల బండిలో రావడం తన చిన్ననాటి జ్ఞాపకాలను మరలా గుర్తు చేసిందన్నారు. రైతులు వ్యవసాయ అధికారులను అడిగి ఆ పొలాలకు అనుకూలమైన పంటలను పండించాలన్నారు. అప్పుడే ఆ పొలాలు అన్యాక్రాంతం కాకుండా ఉంటాయన్నారు. రైతులు తమ సమస్యలను మండల, జిల్లా కేంద్రాలకు వచ్చి నేరుగా తెలుపుకోలేరని, అందుకోసమే ఆకాశవాణి డైరెక్టర్ తో మాట్లాడి గత ఏడు వారాలుగా అనంత మిత్ర కార్యక్రమాన్ని ప్రతి గురువారం ఉదయం 7:45 నుండి 8:15 నిమిషాల వరకు 30 నిమిషాల పాటు తాను ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా పాల్గొంటున్నానన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు ఉపయోగపడే ప్రసారాలను అందించడం ద్వారా ఆకాశవాణి రైతులకు ఎంతగానో మేలు చేస్తోందన్నారు. తాను కూడా ఒక రైతు బిడ్డనేనని, ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఎమ్మెల్యేనయ్యానని అన్నారు. ఇప్పుడు ఆదర్శ రైతులకు సన్మానం చేయడం తన అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా అధికారులకు, ఆకాశవాణి రేడియో వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకనే రైతులు సంక్షేమం చూస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డు జె డడాక్టర్ కె.పి కిరణ్ కుమార్, మైక్రోఇరిగేషన్ పి.డి. రఘునాథరెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటస్వామి, రేకులకుంట పరిశోధన కేంద్ర హెచ్ ఓ డి డాక్టర్ ఎం విజయ శంకర్ బాబు, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.ఎన్. మల్లీశ్వరి,డా. చంద్రాయుడు, కే సుబ్రహ్మణ్యం, ఇతర రైతులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల పంటలు పండించిన 20 మంది రైతులను ఆకాశవాణి కేంద్రం తరపున స్థానిక ఎమ్మెల్యే ద్వారా జ్ఞాపికలను అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆకాశవాణి డైరెక్టర్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి సత్కరించారు.రాయలసీమ పండ్లతోటల సమాఖ్య ప్రతినిధులు, ఆకాశవాణి డైరెక్టర్ ను శాలువాతో సత్కరించారు. అలాగే ఆర్ఎస్ ఆర్ఎస్ వారి ద్వారా స్థానిక ఎమ్మెల్యేతో ఆకాశవాణి డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డిని శాలువా కప్పి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు మహిళా రైతులు శాస్త్రవేత్తలు, అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నెట్టెం బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్,ఆకాశవాణి అనంతపురం కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# జివిస్టీ మాటున జీరో వ్యాపారం....!!!-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

**-అనుమతులు లేనిదే దాడులు చేయలేమంటున్న వాణిజ్య పన్నుల శాఖ అధికారులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం పట్టణంలో నివాసం ఉంటున్న ప్రకాష్ తన కుమార్తె వివాహం కోసం మెయిన్ బజారులో ఉన్న ఓ బంగారు దుకాణంలో బంగారం కోనుగోలు చేశారు. అయితే దుకాణం యజమాని ఎటువంటి బిల్లులు ఇవ్వకుండా తెల్లకాగితంపై రాసి ఇచ్చారు. బిల్లు అడిగినప్ప టికీ దుకాణం నిర్వహకులు ఇవ్వలేదు. పట్టణంలో నివాసం ఉంటున్న షేక్ సుబాహాన్ కూలీ పని చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. తన కూతురికి వివాహం నిశ్చయం కావడంతో పట్టణంలో ఉన్న బంగారు దుకాణంలో 20 గ్రాముల బంగారం కోనుగోలు చేశారు. ఇతడికి సైతం బిల్లులు ఇవ్వకుండా తెల్ల కాగితం పై రాసి ఇచ్చారు. పట్టణంలోని సేట్ల మసీదు సందులో రాజా రామ్ జనరల్ స్టోర్ ఉంది. ఈ స్టోర్ లో ప్రతి రోజూ సుమారు రూ.3 నుంచి 5 లక్షల వరకు వ్యాపారం జరుగుతుంది. వీరు ఏ ఒక్కరికి బిల్లు ఇచ్చిన పాపాను పోలేదు. ఇదే ప్రాంతంలో రామ్ దేవ్ స్టోర్ ఉంది. వీరు చీకటి పడితే చాలు ఎటువంటి బిల్లులు లేకుండా జీరోతో సరుకులను తీసుకొచ్చి జీరోతోనే వ్యాపారాలు చేస్తున్నారు. ఫోన్ పే ద్వారా డబ్బులు వేస్తామని వినియోగదారులు చెబితే ఫోన్ పే లేదని, నగదు చెల్లించాలని చెబుతుంటారు. బ్యాంకు ఖాతాకు వేస్తే వాటికి లెక్కలు చూపించాలని దుకాణదారులు ఫోన్ పే ద్వారా నగదును స్వీకరించడం లేదు. ఈ దుకాణాలు ఉన్నది. ఎక్కడో కాదు. వాణిజ్య శాఖ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే.

ఒక్క బంగారమే కాదు పట్టణంలో ఏ షాపుకు వెళ్లి ఏ వస్తువు కొన్న... లక్షలు విలువ చేసే బంగారం, బట్టలు ఏది కొన్న ఎవరూ బిల్లులు ఇవ్వరు. ఎవరైనా ఆదాయపన్నుల శాఖ కార్యాలయానికి సమర్పించాలని ఉద్యోగులు అడిగితే తప్పు బిల్లులు ఇవ్వరు. వాణిజ్య పన్నుల శాఖకు బిల్లులు చెల్లించాలని చెబితే అదనంగా మరింత జోడించి బిల్లును అందిస్తున్నారు. బంగారు వ్యాపారులు సిండికేట్ గా మారి పక్కన ఉన్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి ఎటువంటి పన్నులు చెల్లించకుండా కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయించడంతోనే ఎవరూ బిల్లులు ఇవ్వడం లేదన్నది అక్షరసత్యం. అదే విధంగా కిరాణ దుకాణదారులు, బట్టల దుకాణ దారులు సైతం బిల్లులు లేకుండా పక్కనే ఉన్న బెంగళూరు నుంచి తీసుకొచ్చి వ్యాపారాలు చేస్తున్నారు. జివిస్టీ బిల్లులు వేస్తే దానికి కిరాణ నరుకులకు అయితే 12 శాతం, బంగారానికి 3 శాతం ఇలా ప్రతి సరుకు చెల్లించాల్సి ఉంటుందని వ్యాపారులు జీరో వ్యాపారాలకు తెరలేపారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన వాణిజ్య శాఖ అధికారులు బిల్లులు ఇస్తే ఎంత... ఇవ్వకుంటే ఎంత... మాకు ఇచ్చే మామూళ్లు ఇస్తే చాలు అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా బంగారం ధరలు రోజు రోజుకు విపరీతంగా ధరలు పెరగడం... ఉమ్మడి అనంతపురం జిల్లా కర్నాటక సరిహద్దులో ఉండడంతో చెన్నై, కోయంబత్తూరు, బెంగళూరు, ముంబై తదితర ప్రాంతాల నుంచి బంగారం బిల్లులు లేకుండా కొనుగోలు చేసి తెచ్చి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అనేక మంది వ్యాపారులు వార్షిక లావాదేవీలు రూ. కోటిలోపు చూపించి ప్రభుత్వానికి జీఎస్టీ చెల్లించకుండా జాగ్రత్త పడుతున్నారు. దీనిపై వాణిజ్యశాఖ అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు ఆస్కారం ఇస్తోంది. ఖజానాకు జమ కావాల్సిన పన్నులు చెల్లించకుండా వ్యాపారులు, వాణిజ్య శాఖ అధికారులు కొందరు జేబులు నింపు కొంటున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**బిల్లులు లేకుండా వ్యాపారం**

బంగారం టోకుగా ఇలా జరుగుతుండగా చిల్లర వ్యాపారులు అంటే బంగారం తయారీ పేరుతో దుకాణాలు నిర్వహిస్తున్న వారు బిల్లులు లేని బంగారం కొనుగోలు చేసి ఆభరణాలు తయారుచేసి విక్రయ్నిన్నారు. కొంత బంగారాన్ని కరిగించి బిస్కెట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి బిస్కెట్లు బ్లాక్ మనీ ఉన్నవారు కొనుగోలు చేసి అధిక ధరలు వచ్చినప్పుడు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీన్ని అడ్డుకోవాల్సిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

ఎసిబి దాడులు జరిగిన మార్పులు లేవు.....

గత రెండేళ్ల క్రితం హిందూపురం పట్టణంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.30వేలు లంచం తీసుకొంటూ అవినీతి అధికారులు అడ్డంగా దొరికారు. దీంతో అసిస్టెంట్ కమిషనర్ తో పాటు మరో మగ్గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందిఇప్పటికైనా అధికారులు బంగారు దుకాణాలతో పాటు కిరాణ, బట్టల దుకాణాలపై దాడులు నిర్వహించి, బిల్లులు ఇవ్వకుండా వ్యాపారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటే, ప్రభుత్వానికి కోట్లాది రూపాయాలు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

**-ప్రముఖులను ఆహ్వానించిన ఆలయ కమిటీ చైర్మన్**

ప్రజాభూమి,హిందూపురం టౌన్



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షిలో జరిగి మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నర్సింహామూర్తి కోరారు. శనివారం ఈ మేరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయన వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి అందజేశారు. పెద్ద ఎత్తున నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ ఏడాది లేపాక్షి పురవీధుల గుండా ఊరేగింపు, శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ప్రభుత్వ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను అందజేసిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సి. రమా నందన్ ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహామూర్తి ఆలయ సిబ్బంది. ఈ ఏడాది లేపాక్షి పురవీధుల గుండా ఊరేగే శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ ఆనందం వ్యక్తం చేశారు...

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677